THE HINDU

Today's Paper » NATIONAL » ANDHRA PRADESH

Published: October 21, 2013 00:00 IST | Updated: October 21, 2013 05:50 IST

## Book on Repalle's history released

Staff Reporter

Chairman of A.P Official Language Commission Mandali Buddha Prasad on Sunday unveiled a book on the literary and cultural history of Repalle, 'Repalle Rangasthali', at a programme organised by Medical and Cultural Association (MCA).

The book written by Manne Srinivasa Rao captures the history of 100 villages and pens the sketches of 380 artistes based in villages around the coastal hamlet. Arun Sagar, who critically reviewed the book, said that the book should inspire more writers from the town.

Secretary of Department of Culture N. Mukteswara Rao said that the book sheds light on the cultural history of the town and was a gift to the people of the State. Writer Manne Srinivasa Rao thanked Mopidevi Srinivasa Rao for helping to bring the book. Secretary, MCA, V. Prakash Rao was present.

Printable version | Oct 23, 2013 11:18:36 AM | http://www.thehindu.com/todays-paper/tp-national/tp-andhrapradesh/book-on-repalles-history-released/article5256250.ece

© The Hindu

# నేడు రేపల్లె రంగస్థలి గ్రంథావిష్కరణ

**రేపల్లె రూరల్, న్యూస్‌లైన్:** రేపల్లె ప్రాంతానికి చెందిన 380 మంది కళాకారుల జీవిత చరిత్రలను సేకరించి ముద్రించిన 'రేపల్లె రంగస్థలి' గ్రంథాన్ని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు గ్రంథ రచయిత మన్నె శ్రీనివాస రావు తెలిపారు. ఎంసీఏ హాలులో శనివారంవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాస రావు తండ్రి మోపిదేవి వీరరాఘవయ్య జ్ఞాపకార్థం గ్రంథాన్ని రచించి ముద్రించినట్లు చెప్పారు. గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో నిర్వహించే ఆవిష్కరణ సభకు ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ కార్యదర్శి నందివెలుగు ముక్తేశ్వరరావు, 10 టీవీ సీఈవో అరుణ్‌సాగర్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ఎంసీఏ ఉపాధ్యక్షులు డాక్టర్ వేజళ్ళ ప్రకాశరావు, కె.రత్నాకరబాబు, పి.సుబ్రహ్మణ్యం, జి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

20 Oct 2013




సమావేశంలో మాట్లాడుతున్న రచయిత మన్నె శ్రీనివాసరావు, ఎంసీఏ సభ్యులు

# నేడు రేపల్లె రంగస్థలి గ్రంథావిష్కరణ

**రేపల్లె, న్యూస్‌టుడే:** రేపల్లె ఎంసీఏ మందిరంలో ఆదివారం సాయంత్రం తెలుగుభాష సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా రేపల్లె రంగస్థలి గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్నట్లు ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి.ప్రకాశరావు తెలిపారు. ఈసందర్భంగా గ్రంథ రచయిత మన్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ 12 సంవత్సరాల పరిశోధనతో రేపల్లె ప్రాంతంలోని ప్రాచీన కళాకారులు, నాటక రంగస్థల కళాకారులు తదితరుల జీవిత విశేషాలను గ్రంథస్తం చేశామని, పుస్తకం వెలుగు చూడటంలో పారిశ్రామికవేత్త మోపిదేవి శ్రీనివాసరావు సహాయ సహకారాలు అందించారని వివరించారు. కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు సుబ్రహ్మణ్యం, రత్నాకర్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



గ్రంథావిష్కరణ గురించి వివరిస్తున్న ఎంసీఏ ప్రతినిధులు